# ప్రజా సేవకుడిగా ఉంటా

- మంచిర్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



హాజీపూర్ : ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్ రావు

హాజీపూర్, నవంబర్ 4 : ప్రజల్లో ఉండే సేవకుడినని, నా జీవితామంతా ప్రజా సేవకే అంకితమని మంచిర్యాల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. శనివారం హాజీపూర్ మండలంలోని చిన్నగోపాల్ పూర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటైన తర్వాత మండలంలోని గిరిజన గ్రామాల్లో సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఒకప్పటి గిరిజన గ్రామాలకు ఇప్పుడున్న గిరిజన గ్రామాల్లో ఎంతో మార్పు వచ్చిందన్నారు. గిరిజన గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే ఈ నెల 30న జరిగిన ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాతమంచిర్యాలలో మున్సిపల్ చైర్మన్ ముమ్మర ప్రచారం**

మంచిర్యాలటౌన్, నవంబర్ 4: మంచిర్యాల పట్టణంలోని పాతమంచిర్యాలలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మంచిర్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తరపున ఆయన శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన ఓటర్లకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి దివాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని అన్ని వార్డుల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, జిల్లాకేంద్రంగా ఏర్పడ్డాక మంచిర్యాల పట్టణాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేసేవారిని ప్రజలు గుర్తించాలని, ఏం చేయనివారు మాట్లాడే మాటలను నమ్మవద్దని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రం తిరుపతి, ఒడ్నాల రవీందర్, వేముల గురువయ్య, రామగిరి తిరుపతి, తూముల ప్రభాకర్, స్వామి, పెటం ప్రదీప్, రమేశ్‌యాదవ్, శెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలటౌన్ : పాతమంచిర్యాలలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య

**దండేపల్లి మండలంలో..**

దండేపల్లి, నవంబర్4 : దండేపల్లి మండలంలోని నంబాల, కాసిపేట గ్రామాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావుకు మద్దతుగా శనివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి దివాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తును మరిచిపోవద్దని ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేశ్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**లక్షెట్టిపేట పట్టణంలో..**

లక్షెట్టిపేట, నవంబర్ 4 : లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని 15వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకనే మన రాష్ట్రం, మన పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని తెలిపారు. విలువైన ఓటును సమర్థవంతమైన నాయకుడికి అనునిత్యం మనలో ఉండి మన పట్టణం అభివృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రజలకు చేరవేసే నాయకుడికి ఎన్నుకోవడం బాధ్యత అని తెలిపారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు అదే విధంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలిపారు. మూడో సారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి పనులు, పథకాలను సాధించుకోవచ్చని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, షబానా సజ్జు, సురేశ్ నాయక్, మెట్టు కల్యాణి రాజు, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాహెద్ అలీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, నాయకులు అన్వర్, చాంద్, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లి : నంబాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



లక్షెట్టిపేట : 15వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## జన్నారంలో పోలీసుల కవాతు



జన్నారంలో కవాతు చేస్తున్న సీఆర్‌పీఎఫ్, పోలీసులు

జన్నారం, నవంబర్ 4 : జన్నారం మండల కేంద్రంలో లక్షెట్టిపేట సీఐ కృష్ణ ఆధ్వర్యంలో పొనకల్‌లోని గాంధీనగర్ చౌరస్తా నుంచి ప్రధాన రహదారి మీదుగా సీఆర్‌పీఎఫ్, పోలీస్ ఫోర్స్‌తో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ నుంచి రామాలయం మీదుగా అక్కపెల్లిగూడ, కవ్వాల్ రోడ్డు వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట సతీశ్, ప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల మాజీ అధ్యక్షుడు బీఆర్ఎస్‌లో చేరిక



ప్రభుదాస్‌ను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

జన్నారం, నవంబర్ 4 : జన్నారం మండలంలోని రేండ్లగూడకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్ తోపాటుగా ఆయన అనుచరులు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్దన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జిల్లా డైరెక్టర్ సిటిమల భరత్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీపతి బుచ్చన్న, వొలాల నర్సగౌడ్, అక్కవత్తుల దేవయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

## పల్లె దవాఖానాల సందర్శన



సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యులు

దండేపల్లి, నవంబర్ 4: దండేపల్లి మండలంలోని గూడెం, నెల్కివెంకటాపూర్ గ్రామాల్లోని పల్లె దవాఖానాలను రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం సందర్శించారు. పల్లె దవాఖానాలను ప్రజలు ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారు..? వైద్య సేవలు ఎలా అందుతున్నాయి అనే విషయాలపై ఆరా తీశారు. ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రామ్ అధికారి ప్రశాంతి, సిబ్బంది ఉన్నారు.

## అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు



అవగాహన కల్పిస్తున్న అటవీ శాఖ అధికారులు

కోటపల్లి, నవంబర్ 3 : అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని కోటపల్లి రేంజర్ రవి హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులు కోటపల్లి అటవీ రేంజ్ పరిధిలో ఐదు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని ఎసన్వాయిలో అటవీ జంతువులు, అడవుల సంరక్షణపై రేంజర్ రవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలతో వన్యప్రాణుల సంఖ్య పెరుగుతుందని, పులుల రాక శుభ సూచకమని తెలిపారు. అడవులను నరికివేయడం, అటవీ జంతువులను వేటాడినా, వాటికి హాని తలపెట్టాలని చూసినా చర్యలు తప్పవని రేంజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ లావణ్య, సర్పంచ్ సీమా నాయక్, పంచాయతీ కార్యదర్శి తాజొద్దీన్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ వెంకటేశ్‌నేతకాని వాహనం తనిఖీ



ఇందారం వద్ద ఎంపీ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

జైపూర్, నవంబర్ 4: ఎన్నికల సందర్భంగా జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్‌పోస్టులో శనివారం పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గోదావరిఖని నుంచి మంచిర్యాల వెళ్తున్న ఎంపీ వాహనాన్ని ఆపిన పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపారు. ఈ తనిఖీల్లో జైపూర్ ఎస్ఐలు ఉపేందర్‌రావు, నాగరాజుతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అదృశ్యమైన మహిళ మృతదేహం లభ్యం

జైపూర్, అక్టోబర్ 4: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం గ్రామానికి చెందిన పిన్న లలిత (68) అను మహిళ గురువారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లి అదృశ్యం శనివారం మృతదేహాన్ని కరీంనగర్ మానేరు డ్యాంలో గుర్తించారు. ఎస్ఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇందారం గ్రామానికి చెందిన లలిత శుక్రవారం తెల్లవారు జామున ఇంట్లో నుంచి వెళ్లి అదృశ్యమైనట్లు భర్త సమ్మయ్య ఫిర్యాదు చేశారు. కొంతకాలంగా మానసిక పరిస్థితి బాగలేక పోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ఇంటి నుంచి బయటకు వెళ్లడంతో సమీప ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు. దీంతో భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా శనివారం కరీంనగర్‌లోని ఎల్ఎండీ డ్యాంలో మృతదేహం లభ్యమైనట్లు గుర్తించామన్నారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు.